


Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 10 -8-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# గ్రేటర్‌లో కుండపోత..

హైదరాబాద్‌లో శనివారం రాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రాత్రి ఎనిమిదిన్నర నుంచి సుమారు రెండు గంటల పాటు ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి నగరమంతా అతలాకుతలమైంది. దీంతో జనసంచారం పూర్తిగా స్తంభించిపోయింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తు న్నాయి. రాఖీ పండుగ సందర్భంగా ఇళ్లనుంచి బయటకు వచ్చిన పలువురు నగరవాసులు వర్షంలో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్ సెంట్రల్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లో అత్యధికంగా వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. పాతబస్తీలో పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా ట్రాఫిక్‌జామ్ అయింది. భారీవర్షం కారణంగా నగరంలోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాంపల్లి బేగంబజార్‌లో అత్యధికంగా 11.7 సెం.మీ.ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉప్పల్, తార్నాక,

మిగతా 2లో



# రహదారులపై రుధిర ధారలు

- జిల్లా కేంద్రంలో నిత్యం ప్రమాదాలు
- ప్రభుత్వ శాఖల మధ్య కొరవడిన సమన్వయం
- ప్రమాదాలకు పరోక్షంగా కారణమవుతున్న రాజకీయ జోక్యం

**ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, రహదారుల వెంట ఉన్న వ్యాపారుల స్వార్థం, మితిమీరిన రాజకీయ జోక్యంతో జిల్లా కేంద్రం భువనగిరిలో రహదారులు ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. పట్టణ రహదారుల నిర్వహణ, ఆక్రమణల తొలగింపు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారుల మధ్య స్పష్టత లేకపోవడమూ ఇందుకు కారణం. దీంతో పట్టణ ప్రధాన రహదారులపై ప్రమాదాలు నిత్యకృత్యం అవుతున్నాయి.**

**భువనగిరి టౌన్) :**

జిల్లా కేంద్రంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద మూడు రోజుల క్రితం ఓ లారీ బీభత్సం సృష్టించింది. అదుపుతప్పిన లారీ పాదచారులు, నిలిపి ఉన్న వాహనాలు, మూసి ఉన్న దుకాణాల పైకి దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు మృతి చెందగా, ఐదుగురు గాయాలపాలయ్యారు. రోడ్డు పక్కన నిలిపి ఉన్న వాహనాలు, దుకాణాలు ధ్వంసమయ్యాయి. ఇక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టానికి లారీ వేగంగా రావడంతోపాటు రహదారిపై ఆక్రమణలు కారణమని తెలుస్తోంది. ఇది జాతీయ రహదారి అయినా ఆక్రమణ కారణంగా కుంచించుకుపోయింది. భువనగిరి పట్టణంలోని రహదారులు రెండు శాఖల పరిధిలో ఉండటంతో వీటి నిర్వహణ ఎవరికీ పట్టనట్టుగా ఉంది. ట్రిపుల్‌ఆర్ నిర్మాణం కోసం ప్రభుత్వం తాత్కాలికంగా గుర్తించిన 161ఏఏ జాతీయ రహదారి మెదక్ జిల్లా తుప్రాన్ నుంచి భువనగిరిలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వరకు సిద్దిపేట డివిజన్‌లో, హైదరాబాద్ చౌరస్తా నుంచి నల్లగొండ చౌరస్తా వరకు, ఇక్కడి నుంచి వలిగొండ వైపు జనగామ డివిజన్ పరిధిలో ఉంది. అయితే జగదేవ్‌పూర్ చౌరస్తా నుం చి హైదరాబాద్ చౌరస్తా వరకు ఉన్న సుమారు కిలోమీటర్ పట్టణ ప్రధాన రహదారి రాష్ట్ర రహదారిగా ఆర్అండ్‌బీ పరిధిలో ఉంది.

మిగతా 2లో




# అందంగా ఉన్నావంటూ.. భారత్‌కు తీసుకొచ్చి..!

- బంగ్లా బాలికను వ్యభిచారకూపంలో దించిన మహిళలు
- ఆటోలో ఉండగా పోలీస్‌స్టేషన్ బోర్డు చూసి..
- ముఠానుంచి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు
- ముగ్గురు నిందితులు అరెస్ట్.. పరారీలో మరో ఇద్దరు..

# కారు అదుపు తప్పి పల్టీ కొట్టి.. ఐటీ ఉద్యోగి మృతి

శేరిలింగంపల్లి, ఆగస్టు 9: కారు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఓ ఐటీ ఉద్యోగి మృతి చెందాడు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన కథనం ప్రకారం చత్తీస్‌గఢ్ రాయపూర్ కు చెందిన రూపక్ త్రిపాఠి (30) మాదాపూర్‌లోని ఓ కంపెనీలో ఐటీ ఉద్యోగి. కేపీహెచ్‌బీలో తమ్ముడు శావత్ త్రిపాఠితో కలిసి నివాసం ఉంటున్నాడు. స్నేహితులతో కలిసి శనివారం తెల్లవారు జామున ఎర్టిగా కారులో నాలెడ్జ్ సిటీకి వెళ్తుండగా టీ హబ్ రహదారిలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టి నాలుగు పల్టీలు కొట్టింది. దీంతో బెలూన్‌లు తెరుచుకున్నప్పటికీ డ్రైవింగ్ చేస్తున్న రూపక్ త్రిపాఠి తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు మాదాపూర్‌లోని మెడికవర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. కారులో ఉన్న సోదరుడితో పాటు స్నేహితులు వైభవ్ పాటిల్, ఇషాంత్ త్రిపాఠి, ఎస్.రాజ్ సింగ్‌లు క్షేమంగా బయటపడ్డారు. ఐటీ ఉద్యోగం చేసిన రూపక్ త్రిపాఠి ఓ మొబైల్ యాప్‌ను డెవలప్ చేశాడు. యాప్‌ను లాంచ్ చేయాల్సింది అని చెప్పి చత్తీస్‌గఢ్ నుండి వారం రోజుల క్రితం ముగ్గురు స్నేహితులను పిలిపించు కున్నాడు. ఈ నెల 9న తెల్లవారు జామున ఐటీ కారిడార్‌ను చూసేందుకు వెళ్తూ కారు అదుపు తప్పడంతో రూపక్ త్రిపాఠి మృతి చెందగా, కారు ముందు చక్ర ఊడిపోయి నుజ్జునుజ్జయింది. పోలీసులు ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రహదారులపై రుధిర ధారలు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే కలెక్టరేట్ వరకు, వినాయకచౌరస్తా నుం చి నల్లగొండ చౌరస్తా వరకు రహదారి ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. పట్టణ ప్రధాన రహదారులు నేషనల్ హైవే అథారిటీ,ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. ఈ రహదారులన్నీ భువనగిరి మునిసిపాలిటీ పరిధిలోనే ఉన్నాయి. దీంతో ఆ రహదారుల నిర్వహణ, మరమ్మతులు, నియంత్రణ, ప్రమాద ని వారణ చర్యలపై తరచూ ఆయా శాఖల మధ్య భేదాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రహదారుల నిర్వహణపై ఏ శాఖ కూడా ఏ ఒక్క సొంత నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉంది.దీంతో ఆయా రహదారులు గుంతలమయం అవుతుండటం, రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతుండటం పరిపాటిగా మారాయి. అయితే ట్రిపుల్‌ఆర్ పనులు ప్రారంభమైన వెంటనే జాతీయ రహదారి 163ఏఏ పరిధిలోని రహదారులన్నీ ఆర్‌అండ్‌బీ పరిధిలోకి రానున్నాయి. పట్టణ ప్రధాన రహదారుల నిర్వహణ రెండు ప్రభుత్వ శాఖల మధ్య వివాదానికి కారణం అవుతుండగా, అవే రహదారులపై ప్రజల భద్రత నాలుగు వ్యవస్థల మధ్య గాలిలో దీపంలా మారింది. మునిసిపల్, ట్రాఫిక్ పోలీసుల వైఖరి, ఆక్రమణదారులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగా భువనగిరి రహదారులు ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. సుమారు రూ.30కోట్ల వ్యయంతో పట్టణ ప్రధాన రహదారిని 100ఫీట్లకు విస్తరించారు. కానీ, ఆ రహదారి వెంట గతంలో మాదిరిగానే ఆక్రమణలు, ఫుట్‌పాత్‌పై వ్యాపారులు కొనసాగుతున్నాయి. దీంతో ఫుట్‌పాత్ ఆక్రమణలను, చౌరస్తాల వద్ద వీధి వ్యాపారాలను నియంత్రించడంపై ట్రాఫిక్ పోలీసులు, మునిసిపాలిటీ మధ్య సమన్వయం కొరవడింది. ఆక్రమణల రహదారులపై ఏర్పాటు చేసిన దుకాణాల బోర్డుల తొలగింపు, వాహనాల ఇష్టానుసారం పార్కింగ్‌పై నియంత్రణ బాధ్యత వారిదంటే వారిదంటూ రెండు శాఖల మధ్య అంతర్గత వివాదం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారుల వెంట పార్కింగ్ సదుపాయం లేకుండానే బహుళ అంతస్తుల భవనాలకు మునిసిపాలిటీ ఇస్తున్న అనుమతులతోనే ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు ఏర్పడుతున్నాయని ట్రాఫిక్ పోలీసులు పేర్కొంటున్నారు. అయితే ట్రాఫిక్ పోలీసులు వాహనాల ఫొటోలను తీస్తూ జరిమానాలు మాత్రం వేస్తూ నియంత్రణను విస్మరిస్తుండటంతోనే రోడ్డు ప్రమాదాలకు కారణమమని మునిసిపల్ సిబ్బంది వాదిస్తున్నారు. సందట్లో సడే మియాలా ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతూ ఫుట్‌పాత్, పార్కింగ్ లైన్‌దాటి రహదారిపైకి వచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆక్రమణల తొలగింపునకు ట్రాఫిక్, మునిసిపల్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను స్థానిక రాజకీయ నాయకులు కొందరు పలుకుబడి కోసం అడ్డుకుంటున్నారని ఆయా శాఖల అధికారులు బహిరంగంగా పేర్కొంటున్నారు. దీంతో రహదారులు, చౌరస్తాలు ఇరుకుగా మారి రక్తసిక్తమవుతున్నాయి. జగదేవ్‌పూర్‌చౌరస్తాలో మూడు రోజుల క్రితం ఓ లారీ అదుపుతప్పి సృష్టించిన బీభత్సంతో ఇద్దరు మృతిచెందగా మరో ముగ్గురు గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఆస్తినష్టం కూడా జరిగింది. ఇదే చౌరస్తాలో గతంలో కూడా పలు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్, వినాయకచౌరస్తా, పట్టణ రహదారుల వెంట జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోగా, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డుపాలయ్యాయి. ఈ ప్రమాదాలన్నిటికీ ప్రధాన కారణం రోడ్డు వెంట ఆక్రమణలు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ట్రాఫిక్ నియంత్రణ కొరవడటమేనని పోలీసులు పలు యాక్సిడెంట్ రిపోర్టుల్లో పేర్కొన్నారు. పేరుకు జాతీయ రహదారి అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో 20ఫీట్ల వెడల్పు కూడా లేని బాహర్‌పేట రహదారిని 100ఫీట్ల రహదారిగా విస్తరించాలని మార్కింగ్ జరిగినా పలు కారణాలతో దీన్ని కుదించి పనులను చేపట్టాలని ప్రతిపాదించారు. అయితే ఆ పనులకు గ్రహణం పట్టింది. ఇరుకైన ఈ రహదారిపై జరిగిన ప్రమాదాల్లో పదుల సంఖ్యలో బాధితులు ప్రాణాలు కోల్పోయారు. పలు భవనాలు కూలిపోయాయి. అలాగే పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు వినాయక, హైదరాబాద్, జగదేవ్‌పూర్, నల్లగొండ, పాత బస్టాండ్ చౌరస్తాలను విస్తరించి అభివృద్ధి చేసే ప్రతిపాదనలు చాలా రోజులుగా డీపీఆర్ దశలోనే ఉన్నాయి. అయితే 163ఏఏ జాతీయ రహదారి పరిధిలోని తుర్కపల్లి-జగదేవ్‌పూర్ చౌరస్తా వరకు మరమ్మతులు, అభివృద్ధి కోసం రూ.7కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలకు త్వరలో మోక్షం లభించనుంది.

# గ్రేటర్‌లో కుండపోత..

సికింద్రాబాద్, సీతాఫల్‌మండి, అబిడ్స్, నాంపల్లి, చిలకలగూడ, చార్మినార్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, వనస్థలిపురం, దిల్‌సుక్‌నగర్, చైతన్యపురి, పెద్ద అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, అల్వాల్, తిరుమలగిరి,మాదాపూర్ తదితర ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. అమీర్‌పేట దగ్గర వరదనీరు పెద్ద ఎత్తున రోడ్డుపైకి చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌లో వరదనీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

**వర్షపాతం వివరాలిలా..**

నగరంలోని పలుప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాత్రి 11గంటల వరకు అందిన సమాచారం ప్రకారం నాంపల్లి బేగంబజార్‌లో 11.7సెం.మీ., చార్మినార్‌లో 10.6సెం.మీ, ఖైరతాబాద్ 9.4సెం.మీ, ఆసిఫ్‌నగర్ 9.1సెం.మీ, హయత్‌నగర్‌లో 9.0సెం.మీ, ముషీరాబాద్‌లో 8.6సెం.మీ, హిమాయత్‌నగర్‌లో 8.5సెం.మీ, అంబర్‌పేటలో 8.4సెం.మీ, బహదూర్‌పురలో 7.2సెం.మీ,అమీర్‌పేటలో 6సెం.మీ.ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు.

పంజాగుట్ట ఫ్లైవర్ వరదనీరు పెద్ద ఎత్తున చేరింది.



అమీర్‌పేటలో బస్సులు ముందుకుకదలకపోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కనిపించింది. మలక్‌పేటలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మలక్‌పేట బ్రిడ్జి కింద పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో దిల్‌సుఖ్‌నగర్ వరకు రెండువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాలో, ఎల్‌బినగర్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లే రోడ్డుపై వరద నీరు చేరడంతో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉప్పల్ నుంచి తార్నాక వరకు వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంటపాటు కదలకపోవడంతో



వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డబీర్‌పుర బ్రిడ్జి నుంచి దర్వాజా వరకు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను మళ్లించారు. మైత్రివనం దగ్గర వరదనీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సిటీట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ స్వయంగా సిటీలో పలుచోట్ల ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు. ఎన్ఎఫ్‌సిఎల్ తదితర ప్రాంతాల్లో ఆయనతో పాటు ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ముందుకు కదిలేలా చేశారు. గ్రేటర్‌లోని పలుప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి ఎనిమిదిన్నర నుంచే సికింద్రాబాద్,బంజారాహిల్స్, మణికొండ, జూబ్లీహిల్స్, రాజీవ్‌నగర్, కాకతీయహిల్స్, అమీర్‌పేట, మైత్రివనం తదితర ప్రాంతాల్లో కరెంట్ పోయింది. దీంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారు. సుమారుగా 42 ఫీడర్లలో అంతరాయం ఏర్పడినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.





## మహబూబ్ నగర్ లో అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** దేశంలోనే మూడవ నూతన అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అమర్ రాజా గ్రూప్ ఆధ్వర్యంలో రాజన్న ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేశంలోనే మూడవ కేంద్రం ఈరోజు మహబూబ్ నగర్ పట్టణకేంద్రంలో ప్రారంభించడం సంతోషించాల్సిన విషయమని రాఘవేందర్ రెడ్డి అన్నారు. పాలమూరు నిరుద్యోగ యువతకు ఇదొక సువర్ణావకాశమని, గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక, సాఫ్ట్ స్కిల్ జీవన నైపుణ్యాలను అందించి, వేలాదిమంది గ్రామీణ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప ప్రయత్నం అని చెప్పారు. ఆరు నెలల మల్టీ స్కిల్ టెక్నీషియన్ కోర్సులో భాగంగా ప్రాక్టికల్ అండ్ థియరీ ట్రైనింగ్ తో పాటు పరిశ్రమల ప్రత్యక్ష అనుభవంతో ఉద్యోగ అవకాశాలు అందిస్తుందన్నారు. ఆరు నెలల కోర్సులో ఉచిత భోజన వసతి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తూ మన పాలమూరు గ్రామీణ ప్రాంత యువతకు అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధుల బృందంతో పాటు అమర్ రాజా మరియు రాజన్న ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యండి రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదులో వారి నివాసము నందు రాజగోపాల్ రెడ్డి దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడునియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్.



# రీ సర్వే పేరుతో ఒకే ఇల్లు 2 సార్లు సర్వే, 2 వేర్వేరు విలువ అంచనాలు, భూ నిర్వాసితుల ఆవేదన

- విస్తరణలో భాగంగా కోర్టు తీర్పును పట్టించుకోకుండా, ధిక్కరించి సింగరేణి యాజమాన్యం భూ నిర్వాసితుల ఇళ్ల కూల్చివేతకు రంగం సిద్ధం
- న్యాయమైన పరిహారం కోసం పోరాటాన్ని కొనసాగించనున్నట్లు స్పష్టం చేసిన భూ నిర్వాసితులు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.న్యూస్.ఆగష్టు 09:** జిల్లా మంథని మండలం అక్కేపల్లి గ్రామ పంచాయితి పరిధి లోని ఆమ్లెట్ గ్రామం సిద్ధపల్లి లో సింగరేణి భూ నిర్వాసితులు మరోసారి ఆవేదనలో మునిగారు. 2015 లో గెజిట్ నోటిఫికేషన్ వచ్చి, అవార్డ్ పాస్ అయిన తర్వాత సింగరేణి, రెవెన్యూ, సర్వే డిపార్ట్ మెంట్, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ లు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు, వ్యవసాయ భూములు కొలతలు చేసి Valuation Estimates చేసి రిపోర్ట్ లు ఉన్నతాధికారులకు పంపించారు. రీ సర్వే పేరుతో గ్రామస్థులకు తెలియకుండా మరో సారి సర్వే చేసి తక్కువ Valuation Estimates చేసి పంపించడంతో భూ నిర్వాసితులు ఆగ్రహానికి లోనై సంబంధిత అధికారులు ఉద్దేశపూర్వకంగానే రీ సర్వే పేరుతో తమకు తక్కువ నష్ట పరిహారం వచ్చే విధంగా చేశారని బాధితులు ఆరోపించారు. తమ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, వ్యవసాయ భూములు మళ్లీ కొలతలు చేసి, రీ సర్వే చేసి Valuation Estimates చేసి తమకు నష్ట పరిహారం అందజేయాలని 2018 లో హైకోర్టును ఆశ్రయించామని అన్నారు. ఒకే ఇల్లు పై రెండు సార్లు సర్వే జరిపి, రెండు వేర్వేరు వాల్యుయేషన్ ఎస్టిమేట్స్ ఇవ్వడం పట్ల బాధితులు తీవ్రంగా స్పందించారు. తగిన పరిహారం లేకుండా ఇళ్లను కూల్చివేయాలనే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ, బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా హైకోర్టు, భూ నిర్వాసితుల పక్షాన తీర్పు ఇచ్చింది.



అయినప్పటికీ %వాజా%-2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం వేగంగా భూసేకరణ, ఇళ్ల కూల్చివేతకు చర్యలు వేగవంతం చేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోర్టు తీర్పును పట్టించుకోకుండా, ధిక్కరించి సింగరేణి యాజమాన్యం భూ నిర్వాసితుల ఇళ్ల కూల్చివేతకు రంగం సిద్ధమవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా, సింగరేణి అధికారులు, భూ నిర్వాసితులతో గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో చట్ట పరిధిలో %వాజా% ఇరు వర్గాల నుండి వివరాలు సేకరించి, మాట్లాడినట్టు సమాచారం. అయితే, ఈ చర్చల ఫలితంపై అనిశ్చితి నెలకొంది. భూ నిర్వాసితులు న్యాయపరంగా, న్యాయమైన పరిహారం కోసం పోరాటాన్ని కొనసాగించనున్నట్లు స్పష్టం చేస్తున్నారు.

## మార్కండేయ నగర్ శ్రీ వీరంజనేయ స్వామి దేవాలయంలో యజ్ఞం





**గాయిత్రి ధరణతో ఆధ్యాత్మిక వాతావరణం**

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లోని శ్రీ వీరంజనేయ స్వామి దేవాలయంలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిపూర్వకంగా యజ్ఞం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. యజ్ఞం ప్రారంభానికి ముందు ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాలతో వాతావరణంఅలముకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అనేది సహోదర స్నేహ బంధాన్ని బలపరిచే పవిత్ర దినం. ఈ రోజున యజ్ఞం, గాయిత్రి ధరణ వంటి ఆధ్యాత్మిక సేవలు చేయడం ద్వారా కుటుంబంలో ఐక్యత, ఆరోగ్యం మరియు శాంతి చేకూరుతుంది. కాలనీ వాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని తెలిపారు. యజ్ఞం అనంతరం భక్తులు గాయిత్రి ధరణ ధరించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో నిండిపోయాయి. భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రాఖీలు కట్టిన అంగన్వాడీ టీచర్లు,మహిళా సమాఖ్య సభ్యులు

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం మండలానికి చెందిన మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు,అంగన్వాడీ టీచర్లు రాఖీ పౌర్ణమి సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లతో పాటు నియోజకవర్గ ఆడబిడ్డలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే



లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని,మీ సోదరుడుగా,మీ అన్నగా,మీ తమ్ముడిగా మీ వెన్నంటి ఉండి,జుక్కల్ అభివృద్ధిలో మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా సమస్య సభ్యులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస అష్టోత్తర శతకళశాభిషేక

- సహిత మన్యరుద్రాహవన శుభ ఆహ్వానం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ మండలం, కాటెదాన్ ప్రాంతంలోని ఆదర్శ కాలనీలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ శివ పంచాయతన దేవాలయంలో శ్రావణ మాస బహుళ విదియ సందర్భంగా సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా, అష్టోత్తర శత ఘటాభిషేకం మరియు మన్యురుద్ర హవనం భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) తొలకంటి ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానేం శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, మరియు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొలకంటి ప్రేందాస్ గౌడ్ హాజరు అవుతున్నట్లు ఆలయ అధ్యక్షులు సంగ్గి శెట్టి లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8 గంటలకు స్వస్తీవాచనంతో పూజలు ప్రారంభమవుతాయి. అనంతరం, అఖండ దీపారాధన, మహాగణపతి పూజ, పుణ్యాహవాచనము, దీక్షా కంకణధారణ జరుగుతాయి. ఉదయం 9 గంటలకు అష్టోత్తర శత ఘటాభిషేక మండప స్థాపన, 9:30 గంటలకు అష్టోత్తర శత కళశాభిషేకం, మరియు 10:15 గంటలకు మన్యురుద్ర హవనం జరుగనున్నాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు మహా పూర్ణాహుతి, మహా నివేదన, నీరాజనము, మహాదాశీర్వచనము, మరియు తీర్థప్రసాద వితరణ ఉంటుంది. అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి అన్నప్రసాద వితరణ జరగనుంది. ఈ కార్యక్రమాలకు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధ్యక్షులు సంగ్గి శెట్టి లక్ష్మణ్ కోరారు.

# భవన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి ప్రత్యేక పూజ, హెూమం కార్యక్రమాలు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** రాఖీ పౌర్ణిమ సందర్భంగా శనివారం భవన ఋషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ భవనంలో శ్రీ భక్త మార్కండేయ ప్రత్యేక పూజ, గాయత్రి హెూమం, గాయత్రి ధారణ, జంజనం ధారణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గాయత్రి హెూమం వలన మనసు, శరీరం, ఆత్మ శుద్ధి చెంది, విద్యా విజయాలు, ఆరోగ్యం, మానసిక శాంతి కలుగుతాయని విశ్వాసం. గాయత్రి ధారణ ద్వారా భక్తి, క్రమశిక్షణ, ఆధ్యాత్మికత పెరుగుతుందని పండితులు పేర్కొన్నారు. అదే విధంగా జంజనం (యజ్ఞోపవీతం) హిందూ సంప్రదాయంలో పవిత్రమైన దారం. ఇది మూడు ముక్కలుగా నేసి, త్రిమూర్తులను, త్రిగుణాలను, త్రికాలాలను సూచిస్తుంది. ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి రోజున జంజనం ధారణ చేసి, గాయత్రి మంత్ర జపానికి ఆధ్యాత్మికంగా సిద్ధమవుతారన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్త మార్కండేయ స్వామి కృపతో సమాజంలో శాంతి, ఐక్యత నెలకొని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రతినిధులు, ఏర్వ సత్యనారాయణ, దొంత రాజు, కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, ఉస్కెమూరి శ్రీనివాస్, సిద్ధిరాల రాజు, దాసపతి రాజు, చిరంజీవి, సామల రాజు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండశ్వరదేవాలయం లో యజ్ఞోపదారణ



**సంస్థాన్ నారాయణపూరం, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండశ్వర స్వామి దేవాలయంలో రాఖి పౌర్ణమి, నూలు పుట్టినరోజు సందర్భంగా శనివారం యజ్ఞోపదారణ, హెూమం నిర్వహించి సాముహిక జంజాలుదారాణం నిర్వహించారు. అనంతరం రాపోలు సత్తయ్య -పద్మ ల జ్ఞ్యాపకార్థం వారి కుమారుడు కృష్ణస్వామి- పవిత్ర దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు,ఆలయ ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్,ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం కోశాధికారి ఏలే నరసింహ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శులు మేకని శ్రీనివాస్, కర్నాటి నవీన్,కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య, గంజి రాములు మేకల రామకృష్ణ, సురేపల్లి రాములు,సింగం భాస్కర్, పున్న విజయ్ కుమార్, చేనేత సహకారసంఘము మాజీ అధ్యక్షులు చిలుకూరి అంజయ్య,పద్మశాలి సంఘం అధ్యక్షుడు సురపల్లి జనార్ధన్, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు సంగిశెట్టి లక్ష్మీనారాయ, సింగం కృష్ణ, ఆలయ అర్చకులు చిట్యాల నరేష్ పంతులు తదితరులు పాల్గొన్నారు



# పండగ పూట ఆర్టీసీ నిలువు దోపిడి

- స్పెషల్ బస్సుల పేరిట 50% వరకు అదనపు వసూళ్లు
- రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పండుగలు వస్తే చాలు ఆర్టీసీ అధికారులు స్పెషల్ బస్సుల పేరిట ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నారని.. ఈ నిలువు దోపిడిని తక్షణమే ఆపాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ అన్నారు. సోదర సోదరిమనుల అనుబంధానికి ప్రత్యక్ష నిదర్శనమైన రాఖీపూర్ణిమ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల చార్జీలు 50 శాతం పెంచి తెలంగాణా ప్రజల నడ్డివిడుస్తుందని ఆరోపించారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ శనివారం రాఖీపూర్ణిమ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి కల్వకుర్తి బస్టాండ్ ముందు నిరసన వ్యక్తం చేశారు. బస్టాండ్లో మొత్తం స్పెషల్ బస్సులు మాత్రమే ఉన్నాయని సాధారణ బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పి ఆ చార్జీలు కూడా పొడిచిన వద్ద వసూలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో విలుచుకుపడ్డారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పాలకూర్ల రవిగౌడ్, సురేందర్ గౌడ్, బృంగి వివేకానంద, మాయని రాజశేఖర్, పాల్గొన్నారు.

# గౌరారం హనుమాన్ ఆలయానికి మైక్ సిస్టం అందజేత

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండలం గౌరారం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి 7500 రూపాయల విలువ చేసే మైకు సౌండ్ సిస్టంను దేశాయిపేట్ గ్రామానికి చెందిన బి.ఎల్లయ్య(టీచర్) గ్రామ పెద్దలకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గౌరారం గ్రామంలో టీచరుగా విధులు నిర్వహిస్తుంటానని హనుమాన్ ఆలయం పక్కనే స్కూలు ఉండడంతో భజన కార్యక్రమాలు స్వామి వారి ప్రవచనాలు కీర్తన వినపడుతుందని మా స్కూల్లో పిల్లలకు చదువుతోపాటు భగవంతుని ప్రవచనాలు భక్తి గీతాలు ఎంతో అదృష్టమని వారన్నారు.ఎల్లప్పుడు భక్తి భావంతో భగవంతుని ప్రవచనాలు కీర్తన భజన కార్యక్రమాలు కొనసాగిస్తారని,భగవంతునీ సన్నిధానంలో సేవ చేయడం చాలా ఆనందదాయకమని,ఆంజనేయస్వామి వారిపై ప్రేమతో ఈ సౌండ్ సిస్టంను అందజేయడం జరిగిందని తెలిపారు.గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్,గ్రామ ప్రజలు అంజయ్య,మైసయ్య,హనుమాన్లు,వీర గౌడ్,విట్టల్,లక్ష్మ గౌడ్,రాజు,సత్యం,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# అందంగా ఉన్నావంటూ.. భారత్‌కు తీసుకొచ్చి..!

బంగ్లాదేశ్‌కు చెందిన ఓ బాలికను అందంగా ఉన్నావంటూ నమ్మించి.. భారత్ చూసొద్దామంటూ హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఇక్కడ బండ్లగూడలో ఓ మహిళ నడుపుతున్న వ్యభిచార కూపంలోకి దించింది మరో బంగ్లా మహిళ. శుక్రవారం తనను ఓ హోటల్‌లో వ్యభిచారానికి తీసుకెళ్తుండగా బండ్లగూడ పోలీస్‌స్టేషన్ బోర్డు చూసిన బాలిక ఆటో పార్కింగ్ చేయడానికి వెళ్లగానే రోడ్డు దాటి వచ్చి పోలీస్ స్టేషన్‌లో మహిళా అధికారికి తన పరిస్థితిని వివరించింది. వెంటనే ఇన్‌స్పెక్టర్ దేవేందర్, డీఐ శ్రీనివాస్‌లు తమ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. గత ఆరునెలలుగా బాలికతో వ్యభిచారం చేయిస్తున్న బండ్లగూడకు చెందిన హాజీరాబేగం, మెహిదీపట్నంకు చెందిన షహనాజ్ ఫాతిమా, కంచన్‌బాగ్‌కు చెందిన ఆటోడ్రైవర్ మహ్మద్ సమీర్‌ల ను బండ్లగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసుకు సంబంధించిన మరో ఇద్దరు నిందితులు బంగ్లాదేశ్‌కు చెందిన రూప, హైదరాబాద్‌కు చెందిన సర్వర్‌లు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

**భారత్ చూసొద్దామంటూ ..**

పోలీసుల వివరాల ప్రకారం.. బంగ్లాదేశ్‌కు చెందిన ఓ బాలిక తన ఇంటిపక్కనే ఉన్న రూప అనే మహిళ వద్దకు స్కూల్ నుంచి రాగానే వెళ్లేది. ఈ క్రమంలో నీవు అందంగా ఉన్నావని.. ఒకసారి భారత్‌కు వెళ్లి అక్కడి ప్రదేశాలు చూసి వద్దామని చెప్పి తీసుకొచ్చింది. రూప మాటలు నమ్మిన బాలిక.. ఆమెతో పాటు భారత్‌కు వచ్చే క్రమంలో రాత్రివేళల్లో బోటులో నది దాటి వచ్చానని, ఆ తర్వాత కోల్‌కతా చేరుకుని అక్కడి నుంచి రైలులో హైదరాబాద్‌కు వచ్చామని ఫిర్యాదులో పేర్కొంది. రూప ..ఆ బాలికను మెహిదీపట్నంలోని షహనాజ్ అనే మహిళ వద్దకు తీసుకు వెళ్లగా చుట్కీ అనే మరో యువతి ఇదే తరహా మోసానికి గురైనట్లుగా తెలిసింది. తర్వాత సమీర్ అనే ఆటో డ్రైవర్ ఆమెను బండ్లగూడలోని హాజీరా అనే మహిళ వద్దకు తీసుకురాగా అక్కడ ఆమెతో హాజీరా గలీజ్‌కామ్‌కోసం తీసుకొచ్చా మని చెప్పారు. బాలిక ముందు వినకపోవడంతో అక్రమంగా భారత్‌లోకి వచ్చావంటూ.. విషయం తెలిస్తే జైలుకు పోతావని బెదిరించింది. దీంతో భయపడిన బాలిక హాజీరా చెప్పినట్లుగానే చేస్తూ వచ్చింది. ఆరునెలల పాటు ఆమెను వివిధ హోటళ్లకు, లాడ్జిలకు తీసుకెళ్లి వ్యభిచా రం చేయించా రు. ఈ సమయంలో ఆమెను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పెట్టి.. తప్పించుకునే అవకాశం లేకుండా గట్టి పర్యవేక్షణలో ఉంచారని తెలిపారు. శుక్రవారం సమీర్ అనే ఆటోడ్రైవర్ బాలికను ఆటోలో తీసుకెళ్తుండగా బండ్లగూ డ పోలీస్‌స్టేషన్ బోర్డును చూసింది. ఆ క్షణం ఆమె ధైర్యం చేసి అక్కడినుంచి తప్పించుకోవాలని నిర్ణయించుకుంది. హోటల్‌ముందు ఆటో ఆపి..పార్క్ చేయడానికి వెళ్లిన క్రమంలో బాలిక అక్కడినుంచి తప్పించుకుని బండ్లగూడ పీఎస్‌కు వచ్చి అక్కడ ఉన్న మహిళా పోలీస్ అధికారికి సమాచారమిచ్చింది. అప్పటివరకు తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, తనకు జరిగిన మోసం చెప్పి ఏడ్చింది. బాధితురాలి వాంగ్మూలం విన్న తర్వాత సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్, చాంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ సుధాకర్ పర్యవేక్షణలో బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, డీఐ శ్రీనివాస్ వారి బృందం రంగంలోకి దిగింది. అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించి.. నిందితులు హాజీరాబేగం, షహనాజ్, సమీర్‌లను అరెస్ట్ చేశారు. యువతిని అక్రమంగా దేశంలోకి తీసుకొచ్చిన బంగ్లాకు చెందిన రూప ప్రస్తుతం పరారీలో ఉందని పోలీసులు తెలిపారు.

# ఆమనగల్లు మున్సిపాలిటీ వికాసం బీజేపీతోనే సాధ్యం

**ఆమనగల్ క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ చేపట్టే 11వతేదీ నాడు మహా ధర్నాకు భారీ ఎత్తున తరలిరావాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునివ్వడం జరిగింది రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ లో మూడవ వార్డు సాకిబండ,నుచ్చుగుట్ట తాండ,తెలంగాణా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆమనగల్లు మున్సిపాలిటీ ఇంటింటికి బీజేపీ ప్రచారం చేపట్టాలని ఇచ్చిన పిలుపుమేరకు బీజేపీ మండల అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఘర్ ఘర్ బీజేపీ" కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కల్వకుర్తి అసెంబ్లీ గోరటి నరసింహ కలిసి పాల్గొన్న బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటికి బిజెపి కార్యకర్త వెళ్లి గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపడుతున్నటువంటి విషయాన్ని ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటికి తెలియచేయాలనే ఒక దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. మోదీ పాలనలో దేశ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి బూత్ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి మోదీ సందేశం చెప్పాలన్నారు. ఇది కేవలం ప్రచారం



కాదు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యమమని తెలిపారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతిలో మునిగిపోయాయని విమర్శించారు. బీసీలకు న్యాయం చేయాలని, 42%రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోదీ నాయకత్వంలో అభివృద్ధి, గ్రామీణ సంక్షేమం జరుగుతోందని వివరించారు రేషన్,రోడ్లు, మొక్కలు నాటడం, పీఎం కిసాన్ నిధులు వంటి పథకాలుఅమలవుతున్నాయని తెలిపారు.ప్రతి ఇంటికీ బీజేపీ సందేశం ప్రతి గ్రామానికి అభివృద్ధి" ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, సాకి బండతాండ, నుచ్చుగుట్టతాండ అధ్యక్షులు బాలునాయక్, రాములు నాయక్,హాథీరామ్, మణిపాల్,శ్రీను,జగన్, హీరా,బుజ్జి,శాలిని,భజిని బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు : ఈటల రాజేందర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్. రంగారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్, ఈటల రాజేందర్ మీర్పేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్ ని ప్రారంభోత్సవం చేశారు. ఆనంతరం మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి నివాసంలో ఎంపీ ఈటెల రాజేందర్, అందెల శ్రీరాములు యాదవ్ కి రాఖీలు కటడం జరిగింది. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేసి నూతనంగా షాప్ ఓపెన్ చేసిన మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందని, సొంతంగా బిజినెస్ ఏర్పాటు చేసుకొని పదిమందికి సహాయం చేస్తూ మనం కూడా పైకి ఎదగడం, యువత స్వయం ఉపాధి పైపు పయనించాలని తెలుపుతూ హోటల్ యజమాని మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి, జంగయ్య యాదవ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కౌడి మహేందర్, కోదూరు సోమేశ్వర్, మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, రవి నాయక్, శ్రీనివాస్, లతాశ్రీ, శ్రావణ్, నీలా రవి నాయక్, స్థూల ప్రభాకర్, వేణుగోపాల్ రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్, మన్యం రవీందర్ రెడ్డి, ముఖేష్ ముదిరాజ్, మల్లికార్జున్, దామోదర్ రెడ్డి, ప్రసాద్, గోపాల్, భాస్కర్, అరవింద్, వెంకన్న పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉప కేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కల్వకుర్తి మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలు, వంగూరు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

# వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వత్రాలు

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పౌర్ణమి రోజు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వత్రం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వొలం యాదగిరి,మణికొండ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మునుగోడులో ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మీ, రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు





**40 వేలరూపాయలతో సీలింగ్ ఫ్యాన్లు,ఎల్ ఈడి లైట్లు అందజేత**

**యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి**

**కృతజ్ఞతలు తెలిపిన గురుకుల పాఠశాలలు విద్యార్థులు**

**రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థినులు**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** మునుగోడు మండల వ్యాప్తంగా సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యములో ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు..మునుగోడు బాలికల, బాలుర గురుకుల పాఠశాలలకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి 40 వేల రూపాయలతో వ్యయంతో 20 సీలింగ్ ఫ్యాన్లు, 20 ఎల్ ఈడి లైట్లు,20 ఛార్జింగ్ లైట్లు అందజేశారు..ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు..కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని,ముందు ముందు పాఠశాలలకు తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు..జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్,అబ్బన బోయిన రాము , జాల మణికంఠ బెల్లి పూర్ణచందు, చెరుకుపల్లి వెంకన్న, జనిగల ముత్యాలు, సాగర్ ,గ్రేగోరి, తీర్పారి ఆంజనేయులు, స్వామి, రాసమల్ల వెంకన్న, నక్క వెంకన్న, కట్కూరి మహేష్, లవ్ కుమార్, ఈద పవన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటే మరో తెలంగాణ ఉద్యమమే

**బండ్లగూడ జాగీరు మున్సిపల్‌కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లగొప్పుల హరీష్‌గౌడ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేయాల్సి వస్తుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్‌కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1931లో చేసిన కులగణనతో బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ సర్కార్ ఆమోదించడం లేదన్నారు. మరో వైపు రాష్ట్రంలో కొంత మంది నేతలు వ్యతిరేకంగా ఉద్యమిస్తామనడం సిగ్గుచేటు అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పీజేటీఏయూసీలో బీసీ సెల్‌ను ఏర్పాటు చేయడం, రాష్ట్రస్థాయిలో అన్ని విద్య, ఉద్యోగ సంఘాలలో బీసీ సెల్‌ను ఏర్పాటు చేయడం అనేది రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కూడా ఇప్పిటికే పలుమార్లు బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో అనేక ధీక్షలలో పాల్గొనడం బీజేపీ నాయకులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తూ కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడం హేయమైన చర్య అన్నారు. మండల కమిషన్ నుంచి బీసీ రిజర్వేషన్ వరకు బీసీలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ముస్లీంల పేరుతో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయానికి గురి చేస్తుందన్నారు.

# రక్షాబంధన్ ఆత్మీయ అనుబంధానికి ప్రతీక



**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** రక్షాబంధన్ ఆత్మీయ అనుబంధాలకు ప్రతీక అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ మహిళా సోదరీమణునలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సోదరీసోదరిమణుల మధ్య ఉన్న బంధం చాలా ప్రత్యేకమైనదన్నారు. ఆ బంధం వారికి జీవితాంతం కలిపి ఉంచుతుందన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చిట్టిపోలు ధనంజయ్య కు రాష్ట్ర అవార్డు

**చిట్యాల, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు చిట్టిపోలు ధనుంజయ్య కు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ అవార్డు హైదరాబాదులో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నాడు. తన నైపుణ్య మొగ్గంపై నేసిన పోచంపల్లి డబల్ ఇక్కత్ చీరకు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు దక్కింది. ఈ యొక్క కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పద్మశాలి కుల సంఘం సభ్యులు చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది

# జిల్లా విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్కోప్ సంస్థ ప్రతినిధులు

**చౌటుప్పల్, ఆగస్టు 07, (క్రైమ్ మిర్రర్):** గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో బాల్య వివాహాలు నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, డ్రాప్ అవుట్ విద్యార్థుల నిర్మూలన తదుపరి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా స్కోప్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య, మండల కోఆర్డినేటర్ బి నరసింహరాజు, సంస్థ ప్రతినిధులు కే యాదయ్య, అశ్విని లు డీఈవో సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్కోప్ సంస్థ ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా డీఈవో ను కలిసి, తాము చేసిన ప్రోగ్రాముల పై వినతి రూపంలో అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... స్కోప్ సంస్థ ప్రతినిధులు చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రానున్న రోజుల్లో ఇదేవిధంగా స్కోప్ సంస్థ ప్రతినిధులు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించాలని డీఈవో కోరినట్లు తెలిపారు. తమ కార్యక్రమాలపై డీఈవో అభినందించడం స్కోప్ సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.





## 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకరపల్లి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. నిరుపేదలకు పళ్ళు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొనింటి శశికాంత్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, అజస్, భారత్, ప్రశాంత్, సంపత్, కిషోర్, ప్రశాంత్, లోకేష్, రమేష్, నాజీమ్, జగన్ , పర్వేద జగదీష్ పలువురు పాల్గొన్నారు

## పరిశ్రమలో గోడ కూలి ఒకరు మృతి..ఇంకొకరికి గాయాలు...

**తూప్రాన్** పరిశ్రమలో వాటర్ ట్యాంక్ గోడ కూలీ ఒకరు మృతి చెందగా మరొకరి కి గాయాలు అయిన ఘటన మనోహరబాద్ మండల పరిధిలోని శ్రీరామ స్పిన్నింగ్ మిల్ పరిశ్రమలో చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం మనోహరబాద్ గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి బాల్ రెడ్డి 45 అనే వ్యక్తి కల్లకల్ గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ ఇద్దరు వాటర్ ట్యాంక్ దగ్గర నీరు పడుతుండగా గోడ కూలీ మీద పడడంతో గుర్తు పట్టలేని స్థితిలో బాల్ రెడ్డి చనిపోగా ఇంకో వ్యక్తి కి గాయాలు అయ్యాయి.ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అనురాగాల వేదికపై... ఆడపడుచుల వేడుక..

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన మహోత్సవం..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రాఖీ కట్టిన మహిళలు**

**ఇతర నేతలు, జర్నలిస్టులకు సైతం రక్షాబంధనం..**

**ఆడపడుచులకు సోదరుడిగా ఉంటా: ఎమ్మెల్యే**

**సోదర బంధం మతాలకు అతీతం: కేపి**

**ఆనందోత్సాహాల మధ్య రక్షాబంధనం**



**షాద్ నగర్,(క్రైమ్ మిర్రర్):** నిరంతరం నాయకులతో సందడిగా కనిపించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వేదిక ఆడపడుచుల రక్షాబంధన మహోత్సవానికి వేదికగా మారింది.. మహిళా నాయకులు, వివిధ సంఘాల నారీమణులు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా జర్నలిస్టు కేపీతోపాటు అక్కడ ఉన్న ఇతర నాయకులకు కూడా రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటారు. దీనితో కార్యాలయం ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించింది.

**మహిళలకు రక్షగా ఉంటా: ఎమ్మెల్యే**

నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ ఒక అన్నగా, తమ్ముడిగా నిరంతరం రక్షగా ఉంటానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాఖీ పౌర్ణమి పండుగ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అనసూయ, నాగమణి, పిట్ట రజిత తదితర మహిళలు ఎమ్మెల్యే శంకర్ తోపాటు ఇతరులకు అందరికీ రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మహిళా శక్తితోనే నియోజకవర్గమైన, రాష్ట్రమైన, దేశమైన ప్రగతి పథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా మారి వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు పెట్టడమే కాకుండా ప్రభుత్వ పథకాలు అన్నిటికీ మహిళల పేరు పెట్టడం గమనార్హం అన్నారు. ప్రస్తుతం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఉపాధి రంగంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిని ప్రతి సోదరి ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ మహిళల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**మతాలకు అతీతం: కేపీ**

రక్షాబంధనం మతాలకు అతీతమైనదని జర్నలిస్ట్ కేపీ అన్నారు. మహిళల రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని రాఖీ కట్టించుకున్న ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలు ఏవైనా సోదర బంధం ఒకటేనని ఆయన స్పష్టం చేశారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల బంధాన్ని నిరంతరం పటిష్టంగా ఉంచే ఉద్దేశంతోనే ఇలాంటి పండుగలు పెద్దలు తీసుకువచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుగా మహిళల సమస్యలపై అక్షర పోరాటం చేసి వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో... పాల్గొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, చౌదరిగూడ రాజు, మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం, శ్రీను నాయక్, లింగారెడ్డిగూడెం అశోక్, మార్గం రాజేష్, మన పార్టీ ప్రదీప్ కుమార్ తదితరులకు రాఖీలు కట్టారు.

# కవ్వించి.. హొటల్‌కు రప్పించి!

**ఎల్‌జీబీటీ యాప్స్‌లో మాయగాళ్ల దందా..**

**నగ్నవీడియోలతో బ్లాక్‌మెయిలింగ్ చేస్తున్న మోసగాళ్లు..**

నగరానికి చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్‌లో ఓ యువకుడితో చాటింగ్ చేశాడు. రెండ్రోజుల తర్వాత ఆ యువకుడు అమీర్‌పేటలోని ఓ హొటల్ గదికి పిలిచాడు. గదిలో ఇద్దరూ నగ్నంగా ఉన్న సమయంలో బయటి వ్యక్తులు ఇద్దరు లోపలికి వచ్చి సెల్‌ఫోన్‌లో వీడియో చిత్రీకరించారు. దాన్ని బయటపెడతానంటూ బెదిరించి ఇద్దరి దగ్గరి నుంచి డబ్బులు వసూలు చేశారు. అయితే హొటల్‌కు బాధితుడిని పిలిచిన యువకుడు కూడా ఆ ముఠాలోసభ్యుడేనని తర్వాత తెలిసింది.మళ్లీ కొన్నిరోజులకు ముఠాసభ్యులు ఆ వృద్ధుడికి ఫోన్ చేసి మరికొన్ని డబ్బులు కావాలని లేకుంటే ఆ వీడియోలు కుటుంబసభ్యులకు పంపుతామని బెదిరించారు. దీంతో బాధితుడు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నగరానికి చెందిన ఓ వైద్యుడు యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశారు. ఆ తర్వాత కొద్దిరోజులకు అతను రమ్మనగానే ఫామ్‌హౌజ్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరు మద్యం తాగారు. అయితే మద్యంమత్తులో ఉండగా ఆ వైద్యుడి నగ్న ఫోటోలు చిత్రీకరించారు. ఈ విషయం తెలియక వైద్యుడు అక్కడి నుంచి బయటకు వచ్చారు. తీరా కొద్దిరోజులకు అతని వాట్సప్‌కు గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలు పంపి బ్లాక్‌మెయిల్



చేశారు. దీంతో భయపడ్డ బాధితుడు మోసగాళ్లు అడిగిన రూ.2లక్షలు ఇచ్చినట్లు తెలిసింది. నగరంలో ఇటీవల వరుసగా ఈ తరహా కేసులు నమోదవుతున్నాయి. స్వలింగసంపర్కుల ముసుగులో ఈ మోసాలు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. సాధారణంగా ఎల్‌జీబీటీ (లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్)యాప్స్‌లో సభ్యత్వం నమోదు చేసుకున్న తర్వాత వారిపై కొందరు మోసగాళ్లు నిఘా పెడుతున్నారు. అందులో కొంత పలుకుబడి, డబ్బులు కలిగిన వారిని టార్గెట్‌గా చేసుకుని వారిని మెల్లగా ముగ్గులోకి దించుతున్నారు. ఆ తరవాత హొటల్ రూమ్స్, ఫామ్‌హౌస్‌లు, ప్రైవేటు రూమ్స్‌కు పిలిచి వారితో ఎంజాయ్ చేస్తున్నట్లు నటించి తమ ముఠా సభ్యులతో నగ్న వీడియోలు తీయిస్తారు. ఆ తర్వాత వారిని బ్లాక్‌మెయిల్ చేస్తూ లక్షలు లక్షలు డబ్బులు గుంజుతున్నారు. మోసగాళ్లు తమను తాము గేలుగానో, బైసెక్సువల్‌గానో చెప్పుకుంటున్నారని పోలీసులు తెలిపారు. ప్రధానంగా స్వలింగసంపర్కులు, బైసెక్సువల్ వాళ్లు మోసగాళ్లుగా ఉండే అవకాశం తక్కువ. కానీ కొందరు వ్యక్తులు ఈ ఐడెంటిటీతో ఇతరులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని పోలీసులు చెప్పారు. బాధితులు తాము తమ వ్యక్తిగత వివరాలు చెప్పేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలపాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మాయమాటలు చెప్పి తమతో పాటు డేటింగ్‌కు రమ్మని, అక్కడ అసాంఘిక లైంగిక కార్యకలాపాలకు పాల్పడే రీతిలో వ్యవహరిస్తే జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇలా మోసపోయినవారిలో ఉన్నతవిద్యావంతులు, ఉద్యోగులు ఉంటున్నట్లుగా ఓ పోలీస్ అధికారి చెప్పారు. వీరిలో కొందరు మాత్రమే ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్నారని, మిగతావారు రావడానికి భయపడుతున్నారని, ఒకవేళ తాము కనిపెట్టి అడిగినా ఫిర్యాదు ఇవ్వడం లేదని ఆ అధికారి పేర్కొన్నారు.